www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
27 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 1 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## దూకుడు పెంచిన యాపిల్ కంపెనీ

ఇండియాలో యాపిల్ ఫోన్ల తయారీని నిలిపివేయాలని ఒక వైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఆ కంపెనీకి ఒత్తిడి వస్తున్నా.. యాపిల్ కంపెనీ మాత్రం భారత్‌లో తన కార్యకలాపాలను మరింత దూకుడుగా విస్తరిస్తోంది. తాజాగా మన దేశంలో నాలుగో స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ కంపెనీ తెలిపింది. భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తున్న యాపిల్ నాలుగో యాపిల్ స్టోర్‌ను ఏర్పాటుచేయను న్నట్లు మంగళవారం ప్రకటించింది. మహారాష్ట్రలోని పుణెకు చెందిన కొరెగావ్ పార్క్‌లో సెప్టెంబర్ 4న దీనిని ప్రారంభించనుంది. అలాగే స్టోర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్‌ను కూడా విడుదల చేసింది.



పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
ఏజెంట్లకు,
శ్రేయోభిలాషులకు
**వినాయక చవితి శుభాకాంక్షలు**

నేడు వినాయక చవితి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (గురువారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.



## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం

- ఇక మనమే గ్లోబల్ హబ్
- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం
- 100 దేశాలకు 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులు ప్రారంభం
- క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్న ప్రధాని
- భారత్‌లో బ్యాటరీల తయారీ కోసం మూడు జపాన్ కంపెనీల భాగస్వామ్యం
- పెట్టుబడుల కోసం రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని మోదీ పిలుపు
- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలపై ఇకపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్న ప్రధాని

# 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన విచారణ నివేదికపై సభలో చర్చించే అవకాశం
- అదేరోజు రాష్ట్ర మంత్రివర్గం కూడా సమావేశం కానుంది
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం ఒంటి గంటకు కేబినెట్ భేటీ ప్రారంభం
- రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంలో ఎదురవుతున్న ఆటంకాలు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు



హైదరాబాద్

ఈ నెల 30 నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. శాసనసభతో పాటు మండలి సమావేశాలు సైతం జరగనుండగా, ఎన్నిరోజులు సమావేశాలు నిర్వహించాలనే దానిపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన విచారణ నివేదికపై సభలో చర్చించే అవకాశం ఉంది. కాగా అదేరోజు రాష్ట్ర మంత్రివర్గం కూడా సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం ఒంటి గంటకు కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంలో ఎదురవుతున్న ఆటంకాలు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఒకవైపు సెప్టెంబర్ 30 లోగా పంచాయతీ ఎన్నికలు - మిగతా3లో

# పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

- స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల
- గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల
- ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో - మిగతా3లో



దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు

# వెళదామా?

- ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసలియ్యని ఏకైక పార్టీ కాంగ్రెస్సే
- పంచాయతీలకు నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేకేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు

హైదరాబాద్

దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే - మిగతా3లో



## గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది
- బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ



## కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

- ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యా
- బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం
- ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది.



## బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది
- త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు
- ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు
- అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు

# స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు సంప్రదాయం, సుస్థిరతకు ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణ అనుకూల గణేశ్ విగ్రహాల తయారీ



**సామాన్యుడి అస్త్రం జనగామ:** నగరం, రాష్ట్రం సంప్రదాయం, పర్యావరణ స్పృహల అందమైన కలయికతో, స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఈరోజు సహజమైన మట్టిని ఉపయోగించి తమ సొంత పర్యావరణ అనుకూల గణేశ్ విగ్రహాలను తయారు చేయడానికి ఒక చేతిపని వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. పాఠశాల ఆర్ట్, క్రాఫ్ట్ స్టూడియోలో జరిగిన ఈ కార్యక్రమం, పండుగలను బాధ్యతాయుతంగా జరుపుకోవడం, మన గ్రహాన్ని రక్షించుకోవడం యొక్క ప్రాముఖ్యత గురించి యువ మనస్సులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. వినాయక చవితి సమీపిస్తున్న తరుణంలో, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పిఓపి) మరియు రసాయన రంగులతో తయారు చేయబడిన విగ్రహాల వల్ల పర్యావరణంపై పడే ప్రభావం పట్ల ఆందోళన గణనీయంగా పెరిగింది. దీన్ని గుర్తించిన పాఠశాల, ఈ ప్రసిద్ధ పండుగను మరింత పర్యావరణ అనుకూలంగా జరుపుకోవడానికి ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. అనుభవజ్ఞులైన కళా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో, వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా సహజమైన, జీవ విచ్ఛిన్నమయ్యే మట్టి ముద్దలను పూజ్యమైన వినాయకుడి విగ్రహాలుగా సున్నితంగా మలచారు. పిల్లలు శ్రద్ధగా తొండం, చెవులు మరియు కాళ్లను ఆకృతి చేసేటప్పుడు, ఆ వాతావరణం ఉత్సాహం మరియు సృజనాత్మకతతో నిండిపోయింది మనం మన మూలాలకు తిరిగి వెళ్ళాలనేదే ఈ ఆలోచన అని పాఠశాల ప్రిన్సిపల్/ఈవెంట్ కోఆర్డినేటర్ పేరు అన్నారు మన పూర్వీకులు ఎల్లప్పుడూ వారి వేడుకల కోసం సహజ పదార్థాలను ఉపయోగించారు, మరియు మన సంప్రదాయాలను గౌరవించడంతో పాటు మన పర్యావరణాన్ని కూడా రక్షించుకోవచ్చని మా విద్యార్థులకు చూపించాలనుకున్నాం. ఇది కేవలం ఒక కళా ప్రాజెక్ట్ మాత్రమే కాదు ఇది పర్యావరణాన్ని సంరక్షించే ఒక పాఠం ఈ వర్క్‌షాప్ పిఓపి, మట్టి విగ్రహాల మధ్య ఉన్న తేడాను స్పష్టం చేసింది. పిఓపి విగ్రహాలు నీటిలో కరగడానికి నెలలు లేదా సంవత్సరాలు పట్టవచ్చని, విషపూరిత రసాయనాలను విడుదల చేయడం ద్వారా జలచరాలకు హాని చేస్తాయని, అయితే మట్టి విగ్రహాలు పూర్తిగా జీవ విచ్ఛిన్నం అవుతాయని, సులభంగా కరిగిపోయి, ఎటువంటి హాని లేకుండా భూమిలోకి తిరిగి కలిసిపోతాయని విద్యార్థులకు బోధించారు చాలా మంది విద్యార్థులకు, ఇంత వివరంగా మట్టితో పనిచేయడం ఇదే మొదటిసారి విద్యార్థి నా స్వంత వినాయకుడిని తయారు చేయడం చాలా సరదాగా అనిపించింది అని అన్నాడు. "మేము నిమజ్జనం చేసినప్పుడు నా విగ్రహం సరస్సుకు హాని కలిగించదని నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఈ గ్రహం కోసం మంచి చేస్తున్నట్లు అనిపిస్తుంది విగ్రహాలు పూర్తయిన తర్వాత, గాలిలో ఆరబెట్టడానికి వదిలేశారు. విద్యార్థులు తమ కళాఖండాలకు పసుపు, కుంకుమ, గంధపు చెక్క ముద్ద వంటి సహజ రంగులను ఉపయోగించి అలంకరించనున్నారు, తద్వారా వాటి పర్యావరణ అనుకూలత మరింత ధృవీకరించబడుతుంది. స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్‌లో జరిగిన ఈ వర్క్‌షాప్, యువ తరంలో పర్యావరణ బాధ్యతను పెంపొందించడంలో విద్యా సంస్థలు ఎలా మార్గదర్శకత్వం వహించవచ్చో చూపించడానికి ఒక గొప్ప ఉదాహరణ. సాంస్కృతిక వేడుకలను సుస్థిరత యొక్క బలమైన సందేశంతో కలపడం ద్వారా, పాఠశాల ఇతర సంస్థలు అనుసరించడానికి ఒక ప్రశంసనీయమైన మార్గాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరూ తమ భవిష్యత్ ప్రయత్నాలలో ఈ పర్యావరణ అనుకూల పద్ధతిని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేయడంతో ముగిసింది తద్వారా పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తును నిర్ధారించారు.

# ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తి మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు

**బిజెపి మేకిన్ ఇండియా అంటే యూరియా కోసం శత్రుదేశం అయిన చైనాపై ఆధారపడటమేనా**

**రైతుల సమస్యలు పట్టని వ్యక్తి రైతుల పట్ల అవగాహన చిత్తశుద్ధి లేని ఎంపీ రఘునందన్ రావు**

**వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** బిజెపి ఎంపీ రఘునందన్ రావు ప్రెస్ మీట్ లో ఒకవైపు యూరియా దొరకకుండా రైతులు భార్యా పిల్లలతో పగలనక రాత్రనక పడిగాపూలు కాస్త ఉంటే మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు యూరియా పుష్కలంగా దొరుకుతుందని చెప్పడం దేశానికి అన్నం పెట్టే రైతు పట్ల అబద్ధాలు మాట్లాడటం రైతులను అవమాని పరిచే విధంగా మాట్లాడటం రైతులను కించపరిచే మాటలను వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తి రఘునందన్ రావు అని తెలిపారు రఘునందన్ రావు మైక్ ల ముందు వచ్చి మాట్లాడటం కాదు, టీవీల ముందు కూర్చొని మాట్లాడటం కాదు, ప్రజల మధ్యలో ఉండి మాట్లాడు రైతుల కష్టాలు తెలుస్తాయి, రైతుల యూరియా దొరకగా గోసపడుతున్న రైతుల దగ్గరికి వెళ్లి మాట్లాడు రైతుల బాధలు తెలుస్తాయి నీకు నోరు ఉంది కదా అని చెప్పేసి మైకుల ముందు అబద్ధాలు మాట్లాడటం బిజెపి పార్టీకి రఘునందన్ రావుకి అలవాటైందన్నారు దుబ్బాక ప్రజలు నీ అబద్ధపు మాటలు వినక నిన్ను ఎమ్మెల్యే ఎలక్షన్లలో చీకొట్టిన నీకు జ్ఞానోదయం కాలేదని ఎద్దేవా చేశారు మెదక్ పార్లమెంట్ ప్రజలకు నీ అసలు రంగ తెలవక నిన్ను గెలిపించారాని ఎద్దేవా చేశారు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏ ఫర్టిలైజర్స్ షాప్ దగ్గర చూసిన ఏ ఎరువుల దుకాణాల వద్ద చూసిన రైతులు భార్య పిల్లలతో పగలు రాత్రి అనేది తేడా లేకుండా యూరియా కోసం లైన్లో నిలబడుతున్నారని అది నీకు కనిపించడం లేదా అని కళ్ళు లేని కబోది లాగా మైక్ లో ముందు మాట్లాడటం నీకు అలవాటైందని రఘునందన్ రావు పై ఫైరయ్యారు మైకుల ముందు టీవీల ముందు అబద్ధాలు మాట్లాడకుండా సత్యాలు మాట్లాడని రఘునందన్ రావుకు హితవు పలికారు నీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే వెంటనే మీ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ తో మాట్లాడి రైతులకు లైన్లో నిలబడకుండా, సకాలంలో రైతులకు యూరియాను అందించాలని బిజెపి రఘునందన్ రావును హెచ్చరించారు యూరియా అందించలేని పక్షంలో అబద్ధాల పునాదుల మీద గెలిచిన బిజెపి ఎంపీలు ఏడుగురితోపాటు మెదక్ పార్లమెంట్ నుండి రఘునందన్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న మేకిన్ ఇండియా పేరుతో వందల కోట్లు వృధాగా ఖర్చుపెట్టిన నేటికీ భారతదేశంలో యూరియా తయారీకి నోచుకోలేని పరిస్థితిలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఉందన్నారు మేక్ ఇన్ ఇండియా అంటే శత్రుదేశం అయిన చైనా నుండి యూరియాను దిగమతి చేసుకోవడం అని ప్రశ్నించారు యూరియా కోసం శత్రు దేశాలైన చైనాపై ఆధారపడటం చాలా సిగ్గుచేటని తెలిపారు భారతదేశంలో ఎంతో విశాలమైన ప్రదేశాలు ఉన్నాయని భారత వాతావరణం అన్ని రకాలుగా సహకరిస్తుందని ఇక్కడ యూరియాను తయారు చేసుకోలేని తరహాలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు మేకిన్ ఇండియా అంటే ఇతర శత్రుదేశాలపై ఆధారపడటమేనానని ప్రశ్నించారు ఓట్ల కోసం శత్రుదేశాలను తిడుతారు యూరియా కోసం శత్రుదేశాలపై ఆధారపడతారు ఇదేనా మీ బిజెపి పాలన అని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు ఇప్పటికైనా రఘునందన్ రావు రైతుల పట్ల చిత్తశుద్ధితో మాట్లాడండి రైతులకు చేతనైతే సహాయం చేయండి కానీ దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతులను చులకనగా చూడకండి, రైతుల పట్ల అబద్ధాలు మాట్లాడకండి రైతులను కించపరిచే మాటలు మానుకోండి అని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ను వంటేరు ప్రతాపరెడ్డి హెచ్చరించారు రఘునందన్ రావు నువ్వు గెలిచి 15 నెలలవుతున్న ఇప్పటివరకు మెదక్ పార్లమెంట్లో తట్టెడు మట్టి మోసావా, నిధులు తీసుకువచ్చి ఒక్క అభివృద్ధి పని అయిన చేశావా అని ప్రశ్నించారు మేకిన్ ఇండియా పేరుతో వేలకు కోట్లు దోచుకునుడు దాచుకున్నడు తప్ప భారతదేశానికి ఒరగ పెట్టిందేమీ లేదని భారతదేశంలో నరేంద్ర మోడీ మార్క్ డెవలప్మెంట్ ఏమిటని ప్రశ్నించారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఆన్లైన్ లో ఉన్నటువంటి ఇబ్బందుల సవరించాలి**

**షాద్ నగర్ ఏఎల్ ఓ కార్యాలయం ముందు మన కార్మికుల ధర్నా**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాద్నగర్ ఏఎల్ఓ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు. రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్రావు లు మాట్లాడుతూ ఆన్లైన్ లో అన్నీ అప్లికేషన్స్ గానీ,క్లైమ్స్ రెన్యూవల్స్ 2009 నుంచి కార్డులు కూడా రినివల్స్ చేయాలి. ఆధార్ లింక్స్ ఎఎల్ త్వరగా చేయాలి. పేరు తప్పుగా పడిన వాటిని ఎఎస్ఓ గారే సరి చేయాలి. చాలానాలో ఫోటోలు రావడం లేదు. ఆన్లైన్ పోర్టర్ రావడం లేదు అనీ ఏఎల్ లకు ఇబ్బందిగా ఉంది. దానిని వెంటనే సరి చేయాలి. దీని వలన క్లైమ్స్ నమోదుచేసుకున్న కార్మికులు, కొత్త కార్డులు తీసుకోవాలని అనుకున్న కార్మికులు, రెన్యూవల్స్ చేసుకోవాలని ఆనుకున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆన్లైన్ కోసం కార్మికులు తమ కాలయాపనతో పాటు వారు రోజువారి కూలీ అర్థిక ఇబ్బందులు ఎదుర్కొటుంన్నారు.ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసే కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏ ఎల్ వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...




## కెమిస్ట్రీ టీచర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**సామాన్యుడి అస్త్రం పరవాడ :** పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై అసభ్యకరంగా వ్యవహరించిన తీరును ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు తీవ్రంగా ఖండించారు. కూతురు వయసు ఉన్న విద్యార్థి పట్ల కెమిస్ట్రీ లెక్చలర్ అసభ్యకరంగా ప్రవర్తించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు ఈ కేసు పై స్పందించి కీచక లెక్చరర్ కు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బిసి మహిళా అధ్యక్షులు కూండ్రపు ఉమామహేశ్వరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాసవరపు అప్పారావు, బీసీ సంక్షేమ సంఘం పెందుర్తి కన్వీనర్ మాసవరపు వెంకీ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## తెలుగు తేజం జాతీయ అవార్డుకు ఎంపికైన జనగామ కవయిత్రి బుదారపు లావణ్య



**సామాన్యుడి అస్త్రం జనగామ:** తెలుగు భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఈనెల 31న ఆంధ్రప్రదేశ్ పల్నాడులో అందజేయనున్న తెలుగు తేజం జాతీయ పురస్కారానికి జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవయిత్రి బుదారపు లావణ్య ఎంపికైనట్లు నిర్వాహక సంస్థ అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక మంగళవారం ప్రకటించింది జాతీయ స్థాయిలో నిరంతరంగా సాహితీ సృజన చేస్తున్న తెలుగు కవులు కవయిత్రులను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షుడు డా. కత్తిమండ ప్రతాప్ లావణ్య కు పంపిన ఆహ్వాన పత్రికలో తెలిపారు దశాబ్ధ కాలం నుండి విభిన్న అంశాలపై కవితలు పాటలు రాస్తూ స్వీయ గానంతో సామాజిక మాధ్యమాలలో యూట్యూబ్ లో పొందుపరుస్తూ సాహిత్యాభిమానుల మన్ననలు పొందుచున్న లావణ్యకు అవార్డు రావడం పట్ల జిల్లా కవులు,కళాకారులు, కళా,సాహితి సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు జి. కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరా చారి,శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ పొట్టబత్తిని భాస్కర్ డాక్టర్ వేముల సదానందం గడ్డం మనోజ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ కొట్టె శ్రీలత, త్రిపురారి పద్మ, వరూధిని తదితరులు అభినందనలు తెలిపారు.

## గానుగుపాహడ్ చిటకోడురు బ్రిడ్జి నిర్మాణం

**చేపట్టలని మండలంలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ జనగామ ఎం ఆర్ ఓ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది**



**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బిజెవైమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహిపాల్ ముదిరాజ్ అధ్యక్షతన జనగామ ఎం ఆర్ ఓ కి గానుగుపాహడ్ చిటకోడురు బ్రిడ్జి నిర్మాణం చేపట్టలని మండలంలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కల్నాల్ బిక్షపతి ఎస్టీ మోర్చా జనగామ జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నామాల మహేందర్ చింతపండు రాజు మల్లేశం బండ శ్రీను వెంకటేశ్వర్లు కార్యకర్త సోదరులు పాల్గొన్నారు.

## ముందస్తు వినాయక చవితి సంబురాలు మన స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో



**సామాన్యుడి అస్త్రం జనగామ:** స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు దానిలో భాగంగా ప్రకృతిని కాపాడే దిశగా విద్యార్థులకు వినాయక విగ్రహాల తయారీ పోటీలను పాఠశాలలో నిర్వహించారు దీనిలో చిన్నా పెద్ద అనే తేడాలు లేకుండా విద్యార్థులు అందరూ మట్టి విగ్రహాలను తయారు చేసి ఉపాధ్యాయులను అబ్బురపరిచారు .పర్యావరణాన్ని కాపాడటమే మన ధ్యేయంగా విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని దాదాపుగా 300 మట్టి విగ్రహాలను తయారు చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక పండుగలో ఉన్న ప్రత్యేకతను తెలుసుకొని సంప్రదాయాలను కాపాడుకోవాలి అని విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరగింది.

## మట్టి వినాయకులే పర్యావరణ రక్షకులు



**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్లో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు విద్యార్థుల చేత మట్టి వినాయకులను తయారు చేయించి వాటి అవసరం ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి కలిగించే నష్టాన్ని వివరించి, మట్టి వినాయకులనే ఆరాధించాలని సూచించారు అదేవిధంగా వినాయక చవితి పండుగ విశేషాలు దాని ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సురేష్ చంద్ర, ప్రిన్సిపాల్ సృజన చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ విగ్నేష్ పటేల్, ఈశాన్విత పాల్గొన్నారు

# టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి.

ప్రీస్కూల్లో అంగన్వాడీలకే అప్పగించాలి..

అంగన్వాడి షాద్నగర్ ప్రాజెక్టు మహాసభలో నాయకులు డిమాండ్

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఈరోజు సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షాద్ నగర్ ప్రాజెక్ట్ మహాసభ పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది సిఐటియు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మెబాట పట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వేతనం. 26000, పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి నూతన భవనాలు లాప్టాప్స్ పని భారం అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం




ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తోంది ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయన సమస్యలు పరిష్కరించకపోతే మనమందరం మన హక్కుల కోసం ఆందోళన పోరాటాలకి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షురాలు జయమ్మ కార్యదర్శి ఊర్మిళ కోశాధికారి శ్రీదేవి ఉపాధ్యక్షురాలు అరుణ. జయమ్మ సహాయ కార్యదర్శి సంతోష .జయమ్మ కమిటీ సభ్యులు. 20 మంది మొత్తం కమిటీ 27 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. బి. సాయిబాబా.బి. శ్రీనివాస్ వ్య కా స జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్ హాజరయ్యారు..

# పరిగి రోడ్డుకు ప్రగతి కాంతులు..

విస్తరణ, ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు రూ.5.50 కోట్లు..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.5.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ కూడలి నుంచి కిషన్ నగర్ రోడ్డు వరకు ఉన్న రహదారి బాగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీ పెరిగి ఇరకాటంగా మారిందని, అదేవిధంగా లీకేజీలతో, భారీ వాహనాలతో గుంతలు పడి అత్యంత అధ్వానంగా తయారైందని అన్నారు. దీనిని బాగు చేసే నిమిత్తం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. త్వరలోనే రహదారి పనులను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణకు కూడా వ్యాపారంతో మాట్లాడుతున్నామని అది కూడా త్వరలోనే తెలుస్తామని వెల్లడించారు. పరిగి



రోడ్డును పునరుద్ధరించడంతోపాటు మధ్యలో అడుగడుగున ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు..

# ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ కుటుంబాన్ని పరామర్శించిన..

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ...

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ పెంటనోళ్ల బాలకృష్ణ మాదిగ నిన్న అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.. ఈరోజు వారి స్వగృహానికి చేరుకున్న మందకృష్ణ మాదిగ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.. బాలకృష్ణ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన ఉద్యమ కారుని జాతికి అందించిన బాలకృష్ణయ్య మాదిగ చిరస్మరణీయులని వారు అనారోగ్య కారణాల రతి అకాల మరణం చెందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారు లేని లోటును ఎవరు పూల్చలేదని అన్నారు.. వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మనోదయాలని అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ ఎంఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు మూసాయిపేట యాదగిరి మిస్ట్ జిల్లా అధ్యక్షులు రావుగల బాబు ఎంఎస్పి నాయకులు కొత్తూరు రమేష్ బక్కని రవి పెంటనుల రవి ఎర్రగాని మహేష్ ఎర్ర కృష్ణ ఎర్ర గణేష్ సింగర్ దాసరి నరేష్ సుధాకర్ మస్కూరి రాజేష్ అర్జున్ మహేందర్ బాలరాజ్ చిర్ర శీను కృష్ణ అంజయ్య మహేందర్ నాగభూషణ్ చిన్నగల శ్రావణ్ రమేష్ సాయి శ్రీను ప్రవీణ్ లింగం లక్ష్మయ్య రమేష్ తరుణ్ మల్లేష్ రవి తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ నవరాత్రుల గురించి అవగాహన సదస్సు

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** ఉదయం ఇల్లందకుంట మండల ప్రజలకు జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ ఇల్లందకుంట క్రాంతి కుమార్ గణేష్ నవరాత్రి మరియు మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల ఆవశ్యకతను వివరించారు వివిధ మత పెద్దల తో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి మతాన్ని గౌరవిస్తూ శాంతి యుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నిమర్జన సమయంలో తీసుకువాల్సిన జాగ్రత్తలను వివరించి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండగ జరుపుకోవాలని తెలిపారు.



## దాతల సహకారం అభినందనీయం

మండల విద్యాధికారి ప్రభాకర్




**సామాన్యుడి అస్త్రం పెద్దపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అరవై వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సులు, షూ, టై బెల్టులు, ఐడి కార్డులు, డైరీలను దాతలు ముందుకు వచ్చి అందించటం అభినందనీయమని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున ధర్మారం మండలం లోని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో దాతలు మోర శ్రీనివాస్ ,ప్రేమేందర్ అనిత ,తాటిపల్లి రాజేంద్ర ప్రసాద్ , గుర్రం రమేష్,ఎనగంధల శ్రీనివాస్ లు సమకూర్చిన సామాగ్రిని మండల విద్యాధికారి చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనా చార్యులు, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, కాంప్లెక్స్ హెడ్ మాస్టార్ శ్రీనివాసరావు, రచ్చపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగు రామన్న, వేణుగోపాల్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ తాళ్లపెల్లి ప్రమీల, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణి చేసిన రామకోటి రామరాజు దంపతులు

2000వేల మట్టి విగ్రహాలు పంపిణి చేసిన రామకోటి సంస్థ

గత వారం రోజుల నుండి గణపతులను తయారిలో రామకోటి

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వినాయక చవితికి పండుగ పర్వదినాన్న మట్టి గణపతులనే వాడాలని ప్లాస్టరప్ తో జీవారసులకు ముప్పు వాటిల్లుతుందని భక్తులకు రామకోటి కార్యాలయంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. అనంతరం మట్టి గణపతులను రామకోటి కార్యాలయంలో భక్తులకు ఉచితంగా పంపిణి చేశారు రామకోటి రామరాజు దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 21సంవత్సరాలనుండి ఏ ఆటంకము లేకుండా స్వయంగా తయారుచేసి భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వారం రోజుల నుండి మా కుటుంబ సభ్యులం అందరం కలిసి మట్టితో గణపతులను తయారు చేయడం మా అదృష్టం అని ఆనందాన్ని తెలిపారు గత 2 రోజుల నుండి రామకోటి కార్యాలయంలో భక్తులకు గణపతులను పంపిణి చేస్తున్నామన్నారు. ఇప్పటికి 2000 వేల మట్టి విగ్రహాలు పంపిణి చేశామన్నారు. భగంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. అందరికి గణపతి ఆశీస్సులు కలగాలని కోరారు.




## గణేశుడు మార్గ నిర్దేశకుడు

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్:** వెండి కొండల్లో వెలిగేటి రేడా దండిగా పూజలు పొందేటి వాడ ఎలుక వాహనము ప్రీతిన ఎక్కే గణేశ కుడుములు, ఉండ్రాళ్ళు మెక్కే సర్వేశ 1.పెద్ద చిన్న అని ఎరుగకున్నారు తల్లి దండ్రుల మీద ఉరుము తున్నారు తల్లి దండ్రులంటే కనుపించు దేవుళ్ళు స్వీయ అనుభవాల స్ఫూర్తి నిచ్చి పోవా వెండి? 2. శిలల తీర్చేటి శిల్పియే గురువనిరి వేదాల సారమే నింపేటి ఘనుడనిరి నీళ్ళ కన్న మిగుల పలచనయి పాయే ఆది గురువు నీవు నీతి బోధన చేయు. వెండి 3. బాహ్య సౌందర్యము దినదినము కరుగు ఆత్మ సౌందర్యము అలవెలిగి పోవు పైపై మెరుగులకే పడిపోవు జనము గజముఖ గణపతి మేల్కొల్పి పోవ వెండి 4. లేని పోని వెతల నలుగేటి మనుజుల లేని ఆర్భాటాలు చూపించు నిశీధుల ఎలుక వాహనము ఎన్నుట ఒక వింత నిరాడాంబర జాడలో నడుపించుమిక వెండి 5 మాట మార్చేటి నిత్య అబద్ధులకు మాట విలువ ఏమో మరి తెలిపి నావు అమ్మ శీలము నిలుప ఆత్మార్పణజేశావు తనయుడంటే లోకాన నీవే అని వెలిగావు. వెండి – కవి, రచయిత తాటి కిషన్, గజ్వేల్ సెల్ నెంబర్ 9052454349.



## రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సామాన్యుడి అస్త్రం పరవాడ :** స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామ్ కీ ఫౌండేషన్ విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ వారు మంగళవారం విశాఖ ఫార్మసిటీ ఆవరణలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ బక్షి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన గణపతి విగ్రహాలను చెరువులు, నీటి కుంటలు, సముద్రంలో కలపటం వలన నీటి కాలుష్యం అవడమే కాకుండా ఇది మానవ ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో మట్టి విగ్రహాలతో పూజించి నిమజ్జనం చేసినప్పుడు మట్టి విగ్రహాలు పర్యావరణం పై ఎలాంటి చెడు ప్రభావం చూపవన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణ నిపుణులు వీటిపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో కొంత మార్పు వచ్చిందని భవిష్యత్తులో అందరూ మట్టి విగ్రహాలను మాత్రమే పూజించే స్థాయికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఉమెన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# మోదీని విమర్శించేందుకు భయపడుతున్న కేటీఆర్


**రాష్ట్రంలో... దమ్మున్న మొగాడు రేవంత్ రెడ్డి**

**బిఆర్ఎస్ పార్టీలో**

**మూడు ముక్కలాట**

**కేంద్ర నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా సమస్య**

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** రాష్ట్రంలో దమ్మున్న మగాడు రేవంత్ రెడ్డి కాగా, ఓయూలో అడుగుపెట్టి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం రిమ్మనగూడ శివారులో డిసిసి అధ్యక్షుడు తూ%శీ%కుంట నర్సారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీని భ్రష్టు పట్టించగా, చెక్కదిద్దే క్రమంలో అడుగుపెట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలతో ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలో కొనసాగుతున్న మూడు ముక్కలాటను మర్చిపోతున్నట్లు విమర్శించారు. అయితే వారి హయాంలో జరిగిన ఘనకార్యాలు, అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో ప్రజలు ఛీ కొడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా సమస్య తలెత్తగా, ఆ నెపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టుతుండడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే బిజెపి రైతులను తప్పుదారి పట్టిస్తుండగా, మోడీ భయంతో బిఆర్ఎస్ నేతలు వారికి వంత పాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో బిఆర్ఎస్, బిజెపి పార్టీల పునాదులు కదిలిపోగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ విజయపరంపర కొనసాగించడం ఖాయమని అన్నారు. ముఖ్యంగా పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యతను గుర్తెరగాలనీ వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజయమోహన్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ప్రభాకర్ గుప్తా సీనియర్ నాయకులు రంగారెడ్డి నాచారం టెంపుల్ చైర్మన్ రవీందర్ గుప్తా వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు

# చదువుతూ జల్సాల కోసం మోసాలకు పాల్పడుతున్న ప్రధాన నిందుతుడు సత్యం అరెస్ట్


**హాస్పిటల్ ఖర్చుల రీఫండ్ అంటూ నిందుతుడు మోసాలు..**

**సత్యంకి సహకరించిన సలీం మాలిక్ గతంలో అరెస్ట్ రిమాండ్ కి తరలింపు..**

**తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో కలసి పోర్టల్ నందు 118 పిటీషన్లలో సుమారుగా 90 లక్షల రూపాయల వరకు మోసాలు..**

**నిందుతుణ్ణి ఢిల్లీలో పట్టుకున్న జిల్లా సైబర్ టీమ్,ముస్తాబాద్ పోలీసులు..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**సామాన్యుడి అస్త్రం సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఢిల్లీకి చెందిన సత్యం అనే వ్యక్తి ప్రస్తుతం చదువుతూ దొంగిలించిన మొబైల్ ఫోన్స్ యొక్క లాక్ లు తన తండ్రి మొబైల్ రిపేర్ షాప్ నందు లాక్ లు తీసి అట్టి మొబైల్స్ మరియు కొత్త సిమ్ కార్డ్స్ తీసుకొని భాగ్యనగర్ కాలనీ జమ్మలమడుగు కడప జిల్లా చెందిన ముల్లుంటి సలీం మాలిక్ అనే వ్యక్తికి కొరియర్ ద్వారా పంపగా ఇద్దరు కలసి ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నాం అంటూ బాధితులకు కాల్స్ చేస్తు హాస్పిటల్ ఖర్చుల రీఫండ్ చేస్తామని చెప్పి బాధితులకు దొంగిలించిన మొబైల్స్ నుండి కాల్ చేస్తూ వారికి ఒక లింక్ పంపించి ఆ లింకు ఓపెన్ చేసి పిన్ ఎంటర్ చేస్తే మీకు మీ యొక్క ఆరోగ్యశ్రీలో ఖర్చయిన డబ్బులు తిరిగి మీ అకౌంట్లో క్రెడిట్ అవుతాయని మోసాలకు పాల్పడుతున్నరని,అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ముస్తాబాద్ మండలంలో ధమ్మా రాజిరెడ్డి అనే బాధితునికి మరియు వేములవాడ టౌన్ పరిధిలో బొల్గమ్ ప్రేమ కుమార్ అనే బాధితులకు నిందుతులు సత్యం మరియు సలీం మాలిక్ కాల్ చేసి ఆరోగ్య శ్రీ డబ్బులు రిఫండ్ చేస్తానని చెప్పగా బాధ్యతలు నమ్మి పిన్ ఎంటర్ చేయడం ద్వారా ముస్తాబాద్ కి చెందిన రాజిరెడ్డి 46 వేల రూపాయలు, ప్రేమ కుమార్ 10000 రూపాయలు నష్టపోవడం జరిగింది. రాజిరెడ్డి పిర్యాదు మేరకు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ముస్తాబద్ ఎస్.ఐ గణేష్,జిల్లా సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, మరియు సిబ్బంది గంగారెడ్డి,రాజు, కిట్టు, మహేష్,ముస్తాబాద్ కానిస్టేబుల్ కాసిం లు టీమ్ గా ఏర్పడి సాంకేతికత ఆధారంగా గతంలో సలీం మాలిక్ అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని, సత్యంను ఢిల్లీ లో అదుపులోకి తీసుకొవడం జరిగిందని,సత్యం అనే నిందుతునిపై తెలుగు రాష్టాల్లో పోర్టల్ నందు 118 ఫిర్యాదులల్లో సుమారు 90 లక్షల మోసాలు చేసినట్టు గుర్తించడం జరిగిందని,నిందుతుణ్ణి ఈరోజు రిమాండ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ముస్తాబద్ ఎస్.ఐ గణేష్,సైబర్ టీం ఆర్.ఐ ఎస్.ఐ జునైద్ ,సైబర్ సిబ్బంది కిట్టు, గంగారెడ్డి,మహేష్, రాజు, ముస్తాబద్ కానిస్టేబుల్ కాశిం లను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

**పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ**

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రంలో మండల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంగళవార ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించి పూలమాలలు వేసిన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... బహుజనుల ఆకాంక్షకు అందరిని కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారని, భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరు సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ హైదరాబాద్ నడి బొడ్డున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ చేశారని అన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నేడు ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని, బీసీలకు ఉద్యోగ విద్య రాజకీయ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు పోతుందిని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య , మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా



, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి , గౌడ సంఘం మండల నాయకులు, మరియు అన్ని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు నాయకులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**- అర్బన్ ఎమ్మెల్యే**

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ :** ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకృతి షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు,ఇందూర్ నగరంలో మండపం నిర్వాహకులు కూడా పీఓపీ విగ్రహాలు కాకుండా వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఇందూరు నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్




గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** జగదేవపూర్ : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నాయిని శ్రవణ్ కుమార్ ( 16 ) డెంగ్యూ జ్వరం తో మృతి చెందాడు, అదే గ్రామానికి చెందిన కొంతం మహేష్ ( 32 ) ఐదు రోజుల క్రితం డెంగ్యూ జ్వరం తో మృతి చెందాడు, జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ సర్పంచులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోలార్ సీసీ కెమెరా ఏర్పాటు

**సామాన్యుడి అస్త్రం ధర్మారం:** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని స్థానిక పెద్దమ్మ గుడి, బీరన్న దేవుని ఆలయాల వద్ద ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైర్ లెస్ సోలార్ సీసీ కెమెరాను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొలుముల ఫౌండేషన్ గ్రామ ఇన్చార్జ్ పులకొల్ల లింగమూర్తి మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం గ్రామంలో దామోదర్ యాదవ్, 3 సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారని, ఇప్పుడు మళ్లీ పెద్దమ్మ గుడి వద్ద మరో సీసీ కెమెరాను ఏర్పాటు చేయించడంపై హర్షం వ్యక్తం చేశారు. తాను పుట్టిన ఊరిపై మమకారంతో దామోదర్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని లింగమూర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మల్లెవేని ఓదెలు, నాయకులు రేషవేని రాజేశం, కత్తెర్ల సది, భూతగడ్డల ఓదేలు, పొట్టాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ




**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** నిజామాబాద్, ఆగస్టు 26 : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ప్రభు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి :** విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేష న్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు, అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ :** మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సి.డీ.ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు.కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక వ్రత ఉత్సవం



**కరీంనగర్ :** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు చాలా పవిత్రమైన మని ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజానరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పండుగ మాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ వినాయక వ్రత ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి అట్టహాసంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక, సోదర భావానికి నిర్వచనం అయిన విఘ్నేశ్వరుడిని అన్నివేళల్లో పూజించడం చాలా శ్రేయస్కరమని శుభఫలాలు ఇస్తాయని వారు అభిప్రాయపడ్డారు విఘ్నేశ్వరుడు ముల్లోకాలకు అధిపతి అని ఏ పూజ ప్రారంభించిన గాని గణపతి పూజ ప్రారంభంలో నిర్వహించడం, మొట్టమొదటగా ఆరాధించడం గణపతి యొక్క విశిష్టతను మనకు తెలియజేస్తున్నదని వారు తెలియజేశారు. వినాయకుని జన్మదిన ఈ వేడుకలను ఆకాశమే హద్దుగా అన్నట్టుగా మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా శోభయమానంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. తొమ్మిది రోజులపాటు స్వామివారి ఉత్సవాలు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలుస్తూ వివిధ రకాల ద్రవ్యాలతో సైతం స్వామివారిని పూజించడం గొప్ప విషయం అని వారు తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు రాగానే యువతలో ఒక రకమైనటువంటి ఉత్సాహం ఏర్పడుతుందని ముఖ్యంగా యువత వేడుకలను చాలా ఐక్యతతో ప్రేమ - భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని చెప్పారు. మన దేశంలో ముంబైలో, మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో సైతం ఈ వేడుకలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా నిర్వహిస్తారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు పయనించి సమాజానికి దిక్సూచి గా ఉండాలని వారు సూచించారు. విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ సంవత్సరం సైతం విద్యార్థుల నడుమ ఉత్సవాలను చాలా శోభయమానంగా నిర్వహించడం భావిస్తున్నామని చెప్పారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గణేశుని చరిత్ర, నవరాత్రి ఉత్సవాల వైభవం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించి పండుగ వాతావరణ అని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ :** ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్స్లను వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు. సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

## కుక్కల దాడి...

## 11 నెలల బాలుడికి తీవ్ర గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం :** పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం రాత్రి వీధి కుక్కల దాడిలో 11 నెలల చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సౌందపు ఈశన్విక్ వీధిలోకి రాగా పిచ్చికుక్క విచక్షణారహితంగా దాడి చేసింది. ఇంటి వరండాలో ఉంచి తల్లి ఇంటి పని చేసుకుంటుండగా పిచ్చి కుక్క వచ్చి దాడి చేసినట్లుతండ్రి సంతోష్, తల్లి వెన్నెల తెలిపారు. బాబును హుటాహుటిన మణుగూరు అక్కడి నుంచి భద్రాచలం తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తల్లిదండ్రులు మంగళవారం తెలిపారు . వీధి కుక్కలను అరికట్టాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు. తమ కుమారుడు జరిగిన ఘటన మరొక ఇంట్లో జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.

## గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం డాక్టర్ కళావతి బాయి




**ఖమ్మం :** గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట విదద్ధమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్బస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్బస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేస్తునమాని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా స్కానింగ్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని అన్నారుజిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే భావన వారిలో కల్పించాలని విస్తృత ప్రచారం చేయాలని,గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్వానంగా మారిన 4 కోట్ల ఫంక్షన్ హాల్ ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫంక్షన్ హాల్ పరిస్థితి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కేపి.హెచ్.బి కాలనీ లోని 4వ ఫేజ్ లో ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను అధికారులు పట్టించుకోకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేడు స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసరావు తో కలిసి ఫంక్షన్ హాల్ ను సందర్శించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో పాటు అధికారులకు నెల రోజుల పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వీటికి పునరుద్ధరణ పైన గడువును విధించారు లేదంటే జిహెచ్ఎంసి కార్యాలయాన్ని మూసేస్తామని అధికారులను హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ లో ఉన్న భూములను అమ్ముకోవడం తప్ప అభివృద్ధి చేసేది ఏమీ లేదని ఉన్న వాటిని కూడా గాలికి వదిలేస్తున్నారని ఆక్షేపించారు.

## పటాన్ చెరులో ఉచిత గణపతి విగ్రహాల పంపిణీ

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలి పారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాయలయాన్ని తరలించ వద్దు

**రంగారెడ్డి :** ఇటిగ్రేటెట్ కార్యాలయాల పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి బిఆర్ఆర్ నాయకులతో కలిసి మంచిరెడ్డి కిషన్ రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంను మంఖలకు తరలిస్తే ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, మాడుగుల మండల ప్రజలకు అసౌకర్యలకు గురవుతని, సబ్ రిజిస్ట్రేర్ కార్యాలను తరలింపు నిర్ణయాన్ని ఉపసమరించుకోవాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పెయిల్ అయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటిల హమీలు ఎక్కడని ప్రశ్నించారు.

## టీకాలతో ఆరోగ్య రక్షణ

**హైదరాబాద్ :** జైడస్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆధునికీకరించిన ఇన్ఫ్లుయెంజా టీకా మార్గద ర్శకాలపై హైదరాబాద్ బంజారాహిల్స్ లోని లీలా హోటల్లో 'ది చేంజింగ్ ఫేస్ ఆఫ్ ఇన్ఫ్లుయెంజా ఈజ్ ఇండియా రెడీ టు కోప్ విత్ ఇట్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్ ఫ్లుయంజా వైరస్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఏడాది ఒక సారి టీకాలు వేయించుకోవాలని వైద్యులు తెలిపారు. జైడస్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఇంఫ్లుయంజా వైరస్ లక్షణాలు,ఎలా వ్యాపిస్తుంది...రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య నిపుణులు అవగాహన కల్పించారు.

# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?

-మొదటిపేజీ తరువాయి

నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండి పడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. ఈరోజు కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే...మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా? నాకు తెలిసినంత వరకు 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదు. పంచాయతీలకు నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే.మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏధీ గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క



తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు.కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా? కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జా&ఞనం లేకుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోంది. మతం పేరు చెప్పి ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుంది. ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతది.

బైంసాలో పేద హిందువుల ఇంగ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళ్లు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్నారు. అయ్యప్ప భక్తులను పట్టించుకోరు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నరు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతాం. చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం. ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్థన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు. సనాతన ధర్మం, హిందు ధర్మ పరిక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా. గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తాం. కేంద్ర హోం బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరు. రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు. అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సే. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోంది. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదు. పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నరు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్ధం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నాం. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నాం. ఇది తెలియని మూర్ఖులు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా...ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర్ఖంగా మాట్లాడుతున్నరు. వాళ్లు ఈ ముందు ఈ విషయాలు తెలుసుకుంటే మంచిది.

# అడ్డగోలుగా వసూళ్లు.. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజినీరిం గ్ సహా ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలు ఉత్తుత్తి కొలమానాలను తలపిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన సవరణ నిబంధనలను పక్కనబెట్టి తూతూమంత్రం గా ఫీజులను నిర్ధారిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఫీజుల నిర్ధారణ కోసం సోమవారం నుంచి ప్రారంభమైన కాలేజీల పునర్విచారణ నామ్‌కేవాస్తేగా సాగుతుంది. ప్రభుత్వం సవరించిన నిబంధనల ప్రకారం కాలేజీల్లో ఏమున్నాయి? ఏం లేవో? తేల్చి ఫీజులను ఖరారు చేయకుండా కాలేజీలు ఇచ్చిన నివేదికలనే బేస్ చేసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) పునర్విచారణ నుంచి ప్రారంభమైంది. మొత్తం 160 ఇంజినీరింగ్ కాలేజీల ను సెప్టెంబర్ 3 వరకు పునర్విచారణ చేయనున్నారు. అయితే తొలిరోజై 20 కాలేజీలను పిలువగా, అందులో 17 కాలేజీలను టీఏఎఫ్ఆర్సీ అధికారులు విచారించి నట్టు తెలిసింది. మరో మూడు కాలేజీలు గైర్హాజరయ్యాయి. విచారణకు పిలిచిన కాలేజీల ఫీజులపై ఎలాంటి విచారణ జరగలేదని పలు కాలేజీల యా జమాన్యాలు తెలిపాయి. అయితే ఆయా కా లేజీల నుంచి టీఏఎఫ్ఆర్సీ అధికారులు గతంలో సమర్పించిన ఆడిటింగ్ నివేదికలు అసలైనవేనని అఫిడవిట్లు తీసుకొని పంపించేశారు.ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు పక్కకేనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మార్గదర్శకాలు ఇప్పుడు వర్తించవని, వచ్చే బ్లాక్ (మూడేళ్లు) పీరియడ్‌కు వర్తిస్తాయని ఓ కీలక అధికారి పేర్కొన్నారు. మళ్లీ కోర్టు తీర్పు ఆధారంగా నడుచుకుంటామని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు.




దీంతో కాలేజీల యాజమాన్యాల్లో గందరగోళం తలెత్తనున్నది.అయితే ఇంత కసరత్తు చేసి ఏం ప్రయోజనమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫీజుల పెంపుపై సర్కారు ఇటీవలే కీలక ఆదేశాలిస్తూ జీవో నంబర్ -33ను జారీచేసింది. కళాశాలలు సమర్పించే అకౌంట్లతో పాటు, మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, కాలేజీ ర్యాంకింగ్, విద్యాప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను నిర్ధారించాలన్నది. కానీ అవేమీ పట్టించుకోకుండా కేవలం కాలేజీల నుంచి అఫిడవిట్లను మాత్రమే తీసుకుంటున్నారు. విద్యార్థుల హాజరు, అకడమిక్ పనితీరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, రీసెర్చ్, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, రీసెర్చ్ ఆర్టికల్ల ప్రచురణ, అవార్డులు, ప్లేస్మెంట్స్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్ పరిశీలించిన తర్వాతే ఫీజులను నిర్ధారించాలన్నది. అకౌంట్స్, ఆడిటింగ్ నివేదికలు సరైనవేనని అఫిడవిట్ సమర్పించాలంది. తప్పులు లెక్కలు, సమర్పించిన కాలేజీలపై చట్టపరంగా చర్యలు తప్పవని జీవోలో హెచ్చరించింది. అయితే సోమవారం కాలేజీల నుంచి కేవలం అఫిడవిట్లు మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది.

# లోకల్ బాడీలో అయిన గులాబీ గుబాళించేనా

**వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొనింది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు. . ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా




సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

## క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. "గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది" అని ఆయన వివరించారు. భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. "వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది" అని అన్నారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, "మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించాం" అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## 30 నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మరో ప్రయత్నంగా ఆర్డినెన్స్‌లను రూపొందించి పంపగా వాటిని సైతం గవర్నర్ రాష్ట్రపతికి సిఫారసు చేయడంతో ప్రభుత్వం తీవ్ర ఇరకాటంలో పడింది. ఈ నేపథ్యంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది.

**కాళేశ్వరం కమిషన్ నివేదిక, యూరియా కొరత తదితరాలపై..**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన విచారణ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి చర్చించాలని భావిస్తున్న నేపథ్యంలో.. దీనిపై సైతం మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అలాగే రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాల నిర్మాణం, ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ నియామకాలు తదితర అంశాలను కూడా మంత్రివర్గం పరిశీలించే అవకాశం ఉంది.

## పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు

-మొదటిపేజీ తరువాయి

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 2024, జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలం టూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

## యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రూ. 8100



**అదిలాబాద్ :** ఈ ఏడాది మీరు పత్తి సాగు చేస్తున్నారా..? అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే. రైతులందరూ మద్దతు ధర అందుకునేందుకు? కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా? కపాస్ కిసాన్ అనే యాప్ తీసుకొచ్చింది. పత్తి వేసిన రైతులు.. వారు పేర్లను సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా ఎంట్రీ చేసుకున్న వారు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను అమ్ముకోవచ్చు. ఈ మేరకు మార్కెటింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ యాప్ గురించి సమాచారం? దీన్ని మీరు ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీకు తెలియకపోతే మీ పిల్లలను అడిగే చెబుతారు లేదా అధికారులను అయినా సంప్రదించచ్చు. ఆ తర్వాత యాప్‌లో ఆధార్ కార్డు, మీ భూమి రికార్డులు, పత్తి పంటకు సంబంధించి రెవిన్యూ శాఖ వారి ఇచ్చిన రికార్డును అప్‌లోడ్ చేయాలి. ఇలా చేయడం ద్వారా.. దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఎందరున్నారు..? పత్తి పంట విస్తీర్ణం ఎంత అనే వివరాలు అన్నీ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రికార్డ్ అవుతాయి. మీకు మద్దతు ధర అందాలంటే.. వచ్చే నెలా ఆఖరులోపు యాప్‌లో రికార్డు చేయడం మార్చిపోవద్దు.ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కపాస్? కిసాన్? యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు.. పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ఏ రోజు మీరు పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకెళ్లాలో యాప్ వివరాలు పంపుతుంది. ఈ పద్ధతి వల్ల రైతులకు నీరీక్షణ సమస్యలు ఉండవు. స్లాట్ బుక్ చేసుకుంటేనే సౌలభ్యాన్ని పొందవచ్చు.సెప్టెంబర్ మొదటి వారం నుంచి నుంచి పత్తి పంట చేతికొస్తుంది. అయితే ఇటీవల కాలంలో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో.. దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశిస్తున్నారు.

# సృష్టిని శాసించే ఘనుడు... మహా విఘ్నేశ్వరుడు



గణపతి కేవలం గణాలకు మాత్రమే అధిపతి కాదు, ఘన మైన దేవుడు ఈసృష్టి యావత్తు గణాలతో కూడిన మహాగణమే ఈ గణాలన్నింటిలో అంతర్యా మిగా ఉంటూ సృష్టిని శాసించే మహా శక్తివంతుడు. అందుకే గణపతికి ఘనంగా పూజలు చేస్తారు. ఆయన ఘనులకే ఘనుడు. గణపతి తన పుట్టుక విచిత్రం అంటే ఆయన ఆకృతి మరీ విచిత్రం అయితే ఏ పూజ చేసినా ఏ కార్యక్రమం నిర్వహిం చిన గణపతికి అగ్రపూజ చేయడం, తల్లిదండ్రులకు మించిన దైవంలేదని నారాయణ మంత్రానికి మించిన మంత్రం లేదని విజ్ఞాది పత్యాన్ని పొందిన సూక్ష్మ గ్రహి. తండ్రి లాగే ఇయనకు ఆకారం కల్పించడం, పూజించడం, ప్రసన్నం చేసుకోవడం సులభమే. దోసెడు మట్టి చిటికెడు పసుపు ఉంటే చాలు ఆకారం తయారు చేయవచ్చు గుప్పెడు గరిక, కనువంత బెల్లం ముక్క ఉంటే చాలు ఘనంగా పూజ చేసుకొని నైవేద్యం సమర్పించుకోవచ్చు. సర్వ విఘ్నాలను తొలగించి కోరిన వాటిని ప్రసాదించే ఆ గణపతి ఉదార స్వభావం కలవాడు ఇంతటి మహిమాన్వి మైన గణపతి యొక్క విశేషా లను తెలుసుకుందాం.. గణపతి అంటే జ్ఞానం, మోక్షం ప్రదాత మనిషిని సన్మార్గంలో నడిపేది జ్ఞానమైతే జన్మరాహిత్యం కల్పించేది మోక్షం. గణపతి ఆవిర్భావం రూపురేఖలు విలాసాల గురించి పురాణ ఇతిహాసాలు అనేక అనేక విధాలుగా వివరించిన ప్పటికీ, అనేక శాస్త్రాలు పరబ్రహ్మ స్వరూపంగాను, భవిష్యత్ బ్రహ్మగాను పేర్కొన్నాయి. సామాన్యులకు మాత్రం విఘ్న సంహకుడు. గణం అంటే సమూహం అని అర్థం సృష్టి యావత్తు గణాల మయం. అనేక మహాగణాలతో కూడినది. విశ్వం మనుష్య గణం, వృక్ష గణం, గ్రహగణం ఇందులో దర్మా లను బట్టి మరెన్నో గణాలు ఈ గణాలన్నింటిలో అంతర్యామిగా ఉంటూ సృష్టిని శాసించే పర మేశ్వరుడు గణపతి. సమస్త యోగాలకు గణపతి మూలాధారం. సమస్త విశ్వానికి ఆధారం గణపతి బ్రహ్మ సూచనను అనుసరించి వేదవ్యాసుని శబ్దానికి గణపతి రూపు నిచ్చాడు. డఅంటే మహాభారత రచనను వేదవ్యాసుడు చెపుతుండగా తనదంతంతో రాసినట్లు పురాణాలు చెపుతున్నాయి. ఇంద్రుడు, భగీరథుడు, శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు, దమయంతి సంబుడు, ధర్మరాజు గణపతిని ఆరాధించినట్లు తెలుస్తుంది. ఆది పూజ ఎందుకు ఏ పూజ చేసిన తోలుత గణపతిని ప్రార్థించిన తర్వాతే ఇతరుల ను ప్రార్థించాలి లేకపోతే నిష్ప్రయోజనం అవుతుంది, గణపతిని పూజించి నట్లయితే సిద్ధి, బుద్ధి తోపాటు" క్షేమం లాభం "సిద్ధిస్తాయని స్వయం గా పార్వతీ పరమేశ్వరులే గణపతికి వరమిచ్చినట్లు పురాణ ఇతిహాసాలు బోధిస్తున్నాయి. వినాయకుడు హస్తి ముఖుడు. హస్తం అంటే తుం డం హస్తం కలిగింది. ఏనుగు రూపాన్ని చూసి మనం గమనించాల్సింది ఈయన ఏనుగు ముఖం వాడు అనే విశేషణం కాదు, ఈయన జన్మ నక్షత్రం హస్త ఇది కాన్యరాశికి ది. కాబట్టి ఈయన అవివాహితుడు అయ్యాడు.అయితే ఈ లోకంలో వివాహం కానిదే కొన్ని కార్యాలకు అర్హత సిద్ధించదు వినాయకు నికి "సిద్ధి బుద్ధి" క్షేమం లాభాన్ని సంతా నంగా పేర్కొంటారు. పూజ వల్ల ప్రయోజనం ఏమిటి వినాయ కుడిని పత్రి తో పూజిం చ డం లో కొన్ని రహస్యాలు ఉన్నా యి. పత్రి పూజ వల్ల ప్రయో జనం ఏమిటి దీనిలో కొన్ని రహస్యాలు ఇమిడి ఉన్నాయి. విగ్నేశ్వరపూజకు మాచాపత్రి,ములక,మారేడు, ఉమ్మెంత, రేగు, దేవదారు, గన్నేరు, మరువం,వావిలి,జాజి, జమ్మి, రవి, మద్ది, జిల్లేడు ఈ 21 రకాల ఆకులు ఔషద గుణాలు కల్గినవి.ఈ ఔషధ మొక్కలను త్రాకడం, వాటిని త్రుంచి సేక రించడం వల్ల వాటిలోని ఔషధ విలువలను మనం పొంద గలం. తులసి, మారేడు,ఉత్తరేణి ఆకులను స్పృ శించడం వల్ల చర్మ వ్యాధులు దూరం అవుతాయి. మెదడు ఉత్తేజితం అవుతుంది. విశేష నాయకుడు ఆకారాన్ని ఉకారన్నీ, మకారాన్ని కలిపి ఓంకారం అనే శబ్దంరూపొందిం చారుదేవతలు. మొదటకనిపిం చిన విఘ్ననివారక దైవానికి ఈ వేదాల ద్వారా ఏర్పాటు చేసిన ఓంకారాన్ని ఏర్పాటు చేసిన ప్రకారం ఓం అంటే గణేషుణ్ణి ప్రార్తించడం అన్నమాట.అందు





కేఅష్టోత్తరశతనమవాలిపాటిం చే ముందు ప్రతి నామనికి ముందు ఓంకారం చేర్చినారు. ఓంకారం లేకుండా ఉచ్చారణ చేస్తే మంత్ర అక్షర తత్వమే ఉంటుంది కానీ మంత్ర తత్వం ఉండదు. ఓం అనే శబ్దాన్ని ఉచ్చరిస్తే గణపతి ని ప్రార్థించి నట్లు,ఓం అని మన పూజ మందిరంలో రాస్తే వినాయక చిత్రాన్ని మనకు వచ్చిన నైపు ణ్యంతోగీసినట్టుఅవుతుందన్న మాట ఎలుక వాహనం ఏం చెప్తుంది. వినాయకుడి వాహ నం మూషికం "ముషస్తయే" అనే ధాతువు మీద మూషక ము లేదా మూషికము అనే మాట ఏర్పడింది. దీనికి ఎలుక అని అర్థం. ఎలుకను పరిశీలిస్తే చలిస్తూనే ఉంటుంది. ఏ క్షణం కూడా కదలిక లేకుండా ఉండే ది.ఎలుక,నిచ్చలంగాకూర్చున్న ప్పుడు కూడా, మూతినో, తలు నో, కల్లనో కదిలిస్తూనే ఉండే లక్షణం దానిది. ఇక రెండవది ఎక్కడి నుండో దొంగలిచ్చిన బొరియ లో దాచిపెటుకునే లక్షణం దానిది. ఈ ఎలుక మీద వినాయకుడు ఉంటే ఎవరు అయిన సరే దొంగబుద్ధితో దాచకు, అనుభవించకుండా కుంచితతత్వంతో నిల్వఉంచుకునే తత్వాన్ని నియంత్రించు కుంటే విఘ్నాలు నీ దారి చెరువు. విజయం నీ చెంత నుంచి దారిమల్లదు. అనే సంకేతార్థం. పత్రి అంటే వినాయకుడికి ఎందుకు అంతప్రీతి వినాయకుడి జన్మరాశిఅయిన కన్యరాశికి అధిపతిబుధగ్రహం. ఇయనఆకుపచ్చగా ఉంటాడు. అందుకే వినాయకుడికి పత్రి తో పూజ ఇష్టం. ఆయన అది నుంచి ప్రకృతి ప్రియుడు గడ్డి జాతి మొక్కల ద్వారానే ఆయనకు అసలసూరిడి బాధ నుంచి ఉపశమనం కల్గింది.అందుకే 603 అంటే అంటే ఇష్టం. పాలవెల్లి ఎందుకు జ్యోతిస్సు గ్రహాలు,నక్షత్రాలు అన్ని ఆకాశం లొనే ఉంటాయి.ఈ జ్యోతిస్సు ఆధారంగా ఏర్ప డిందే జ్యోతిష్య శాస్త్రం. కాబట్టి ఈ రహస్యాన్ని విశిధీక రించేందుకు వినాయక చవితి నాడు వినాయకుని పై భాగం లో చత్రసాకారంలో ఒక జల్లెడ లాంటి ఆకారాన్ని వెదురు బద్ద లతో ఏర్పాటుచేసి వెలగ,బత్తా యి పండు కూరగాయలు వంటి వాటిని వేలాడదీస్తారు. వ్యామోహం పెంచుకోకూడదన్న నీతిని చెప్పేందుకే వినాయకుని పూజ చేస్తే నిజంగా విఘ్నానం తొలుగుతాయా విశేషంగా పనిని ప్రారంభించిన వ్యక్తి శారీరక మానసిక ధైర్యాన్ని నాశనం చేసేది విశేషణ కార్య సామర్థ్యం హంతితి విఘ్న: అని, విఘ్న పదానికి అర్థం మన పూర్వ జన్మలో చేసుకున్న పాపాల కారణంగా రావలసిన విఘ్నా ఏమేమి ఉన్నాయో వాటన్నింటి తొలగించగల శక్తి ఏ భగవంతుడికి లేదు అలాగే తొలగింప చేయగలిగిన వాళ్ళు అయితే ప్రతి వాళ్లు నిత్యం పూజ పునస్కరాల్లో మునిగి అసలు విఘ్నాలే రాకుండా చేసుకునే వాళ్ళు ఇప్పుడు తమలో కూడా చేసిన పాపాలకు శిక్ష అనేది లేకుండా పోయేది కూడా ఇది లోక రక్షణ వ్యవస్థకు విరుద్ధం మరి వినాయకుడు ఏం చేస్తాడంటే ఆయన ప్రార్థించిన పక్షంలో సర్వ విఘ్నోప శాంతయే రావాల్సిన విఘ్నానంతో మనకేమన్నాయో ఆ విఘ్నాలు మనకి సంప్రాప్తి ఇచ్చిన వేళా మానసిక ఉపశాంతి ఇచ్చి జీవితం మీద విరక్తి కలగకుండా కొంత ధైర్యంతో ముందుకు అడుగు వేసేలా చేస్తాడన్నమాట అంటే విఘ్నానం అనేది కాలానికి సం బంధించిన కాబట్టి ప్రతి వ్యక్తికి ఒక్కొక్క కాలంలో జీవిత దశ లో వచ్చేది కాబట్టి ప్రతి వ్యక్తికి ఒక్కొక్క కాలంలో జీవిత దశ లో వచ్చేది కాబట్టి ఆ కాలాన్ని తన ఆధీనంలో ఉంచుకున్న వినాయకుని ప్రార్థించి విఘ్నానం నుండి దూరం కావాల్సింది గా ను ఒకవేళ విఘ్నమే తప్పని సరి వస్తే తట్టుకో గలిగిన మాని మానసిక స్థైర్యాన్ని ఇవ్వమని ప్రార్థించడం ద్వారా కొంత మానసిక ధైర్యం ఇవ్వ వలసిందిగా ఈ పండుగ మనకు బోధిస్తుంది.

## మరోసారి విధ్వంసం సృష్టించిన సంజూ శాంసన్..

# ఆసియా కప్‌కు ముందు మహోగ్రరూపం

స్పోర్ట్స్

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. తన సొంత రాష్ట్రం కేరళలో జరుగుతున్న టీ20 లీగ్‌లో వరుస విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగిపోతున్నాడు. ఈ టోర్నీలో తానాడిన తొలి మ్యాచ్‌లోనే మెరుపు శతకంతో (అరైస్ కొల్లాం సైలర్స్‌పై 51 బంతుల్లో 121బీ 14 ఫోర్లు, 7 సిక్సర్లు) బీభత్సం సృష్టించిన సంజూ.. తాజాగా రెండో మ్యాచ్‌లోనూ అదే తరహా విధ్వంసం కొనసాగించాడు. ఈ టోర్నీలో కొచ్చి బ్లూ టైగర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న సంజూ.. ఇవాళ (ఆగస్ట్ 26) త్రిస్సూర్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 46 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 89 పరుగులు చేసి ఔటయ్యాడు. సంజూ ఔట్ కాగానే టైగర్స్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలుతోంది. త్రిస్సూర్ బౌలర్ కే అజినాస్ సంజూను ఔట్ చేసిన తర్వాత వరుసగా మరో రెండు వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. సంజూ క్రీజ్‌లో ఉన్నంత సేపు 200 దిశగా సాగిన టైగర్స్ స్కోర్




ఒక్కసారిగా నెమ్మదించింది. 18 ఓవర్ల తర్వాత ఆ జట్టు స్కోర్ 167/7గా ఉంది. టైగర్స్ ఇన్నింగ్స్‌లో సంజూతో పాటు అతడి అన్న సాలీ శాంసన్ (6 బంతుల్లో 16బీ 2 ఫోర్లు, సిక్స్) ?కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఇదిలా ఉంటే, ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో సంజూ శాంసన్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. అయితే తుది జట్టులో అతని స్థానంపై మాత్రం అనుమానాలు నెలకొన్నాయి. రెగ్యులర్ ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడమే ఇందుకు కారణం. గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని టీమిండియా మేనేజ్‌మెంట్ సంకేతాలిచ్చింది. ఒకవేళ సంజూను తుది జట్టులో తీసుకున్నా మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు పంపే అవకాశం ఉంది. అయితే మిడిలార్డర్‌లో అతడికి అంత మంచి ట్రాక్ రికార్డు లేదు. కేరళ లీగ్‌లో ఓపెనర్‌గా సంజూ భీకర ఫామ్‌ను చూసిన తర్వాత టీమిండియా మేనేజ్‌మెంట్ మనసు మార్చుకుంటుందేమో చూడాలి.

## రోహిత్ శర్మను తప్పించడానికే బ్రాంకో టెస్ట్: టీమ్ ఇండియా మాజీ క్రికెటర్

ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తేల్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న యోయో పరీక్షతో పాటు బ్రాంకో టెస్టునూ ఇకపై బీసీసీఐ ప్రవేశ పెట్టనుంది. ఈ నిర్ణయంపై పలువురు మాజీల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. అయితే టీమ్‌ఇండియా ఆటగాళ్లలో



ఫిట్‌నెస్ ప్రమాణాలను పెంచడం కోసం స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లి రాక్స్ ఈ పరీక్షను జట్టుకు పరిచయం చేశాడు. అంటే ఇకపై ఓ ఆటగాడు పూర్తి ఫిట్‌గా ఉన్నాడని ధ్రువీకరించాలంటే అతడు యోయోతో పాటు బ్రాంకో టెస్టులోనూ పాసవ్వాల్సి ఉంటుంది. అయితే.. రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తప్పించడానికే ఈ టెస్ట్‌ను ప్రవేశపెట్టారని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్రమైన ఆరోపణలు చేశాడు. విరాట్ కోహ్లి రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్‌కు తమ వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నారు. వీరు 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడదామనుకుంటున్నారు. అయితే రోహిత్ శర్మకు బ్రాంకో టెస్ట్ పాస్ కావడం కాస్త కష్టంతో కూడుకున్న పని అని మనోజ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డాడు. 'నా ఉద్దేశం ప్రకారం 2027 వరల్డ్ కప్ ప్రణాళిక నుంచి విరాట్ కోహ్లీని పక్కకు పెట్టడం అంత సులువు కాదు. కానీ వారు రోహిత్ శర్మను తప్పించాలనుకుంటున్నారు. ఇండియన్ క్రికెట్‌లో ఏం జరుగుతుందో నేను సునిశితంగా పరిశీలిస్తున్నా. రోహిత్ శర్మను భవిష్యత్తులో వన్డే జట్టు నుంచి దూరం చేయడం కోసమే ఇటీవల బ్రాంకో టెస్ట్‌ను ప్రవేశపెట్టారు' అని మనోజ్ తివారీ ఆరోపించాడు.

**యోయోకు తోడుగా బ్రాంకో!**

'మీకు తెలుసా.. బ్రాంకో టెస్ట్ అత్యంత కఠినమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఒకటి. అయితే ఈ టెస్ట్‌ను ఇప్పుడే ఎందుకు ప్రవేశపెట్టారనేదే ప్రశ్న. కొత్త హెడ్‌కోచ్ ఈ పరీక్షను మొదటి సిరీస్ నుంచే ఎందుకు అమలు చేయలేదు? అసలు ఇది ఎవరి ఆలోచన? దీన్ని ఎవరు ప్రవేశపెట్టారు? కొన్ని రోజుల క్రితం ఈ బ్రాంకో టెస్ట్‌ను ఎవరు అమలు చేశారు? ఇవి నా దగ్గర సమాధానాలు లేని ప్రశ్నలు. కానీ రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై మరింత దృష్టి పెట్టకపోతే.. ఈ టెస్ట్ పాసవడం అతడికి అంత తేలిక కాదు. ఈ బ్రాంకో టెస్ట్‌తో.. రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తప్పిస్తారని నేను భావిస్తున్నా' అని మనోజ్ తివారీ వాపోయాడు. బ్రాంకో అంటే పరుగు పరీక్ష. ఎక్కువగా రగ్బీ ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను నిర్ణయించేందుకు ఉపయోగిస్తారు. దీని ద్వారా ప్లేయర్ల శారీరక సామర్థ్యం, వేగం, మానసిక దృఢత్వంపై ఓ అంచనాకు రావొచ్చు. ఈ పరీక్షలో ఒక ఆటగాడు విరామం లేకుండా ఆరు నిమిషాల వ్యవధిలో మొత్తంగా 1200 మీటర్ల దూరం పరుగెత్తాల్సి ఉంటుంది.

# న్యూజిలాండ్ క్రికెట్‌కు బిగ్ షాక్

న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా జట్టుకు దూరం కాగా.. తాజాగా మరో ఆటగాడు కూడా ఈ జాబితాలో చేరాడు. ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఓరూర్కీ ఆటకు మూడు నెలల పాటు దూరంగా ఉండనున్నాడు. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ న్యూజిలాండ్ క్రికెట్ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. కాగా ఈనెలలో జింబాబ్వే పర్యటనలో భాగంగా తొలి టెస్టు సందర్భంగా 24 ఏళ్ల విలియమ్ గాయపడ్డాడు. అతడి వెన్ను నొప్పి దిగువ భాగంలో తీవ్రమైన నొప్పి రావడంతో.. స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత పరీక్షలు చేయించుకున్నాడు.

**కనీసం మూడు నెలలపాటు విశ్రాంతి**

ఈ క్రమంలో గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేలింది. కనీసం మూడు నెలలపాటు విలియమ్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపారు. కాగా అక్టోబరులో ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ పరిమిత ఓవర్ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్, వెస్టిండీస్‌లతో కూడా తలపడాల్సి ఉంది.

**గ్లెన్, ఫిన్ కూడా అవుట్**

ఈ మూడు ప్రధాన సిరీస్‌లకు విలియమ్ ఓరూర్కీ దూరం కానున్నాడు. మరోవైపు.. ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ జగజ్జల్లో గాయం కారణంగా ఆస్ట్రేలియా సిరీస్ నుంచి తప్పుకొన్నాడు. ఇక ఓపెనింగ్ బ్యాటర్ ఫిన్ అలెన్ కూడా కుడికాలి పాదం నొప్పితో కనీసం మూడు నెలలపాటు విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి.

**సారథికీ గాయం**


ఇదిలా ఉంటే.. కివీస్ వన్డే, టీ20 క్రికెట్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ కూడా గాయపడటం గమనార్హం. గజ్జల్లో నొప్పి కారణంగా అతడు ఇటీవలే ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చాడు. ది హండ్రెడ్ లీగ్ నుంచి అర్ధరంతంగా తప్పుకొన్నాడు. సాంట్నర్ కూడా నెలరోజుల పాటు ఆటకు దూరంగా ఉండనున్నాడు. అయితే, ఆసీస్‌తో టీ20 సిరీస్ నాటికి అతడు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

**అతడొక వరల్డ్ క్లాస్‌ప్లేయర్.. జట్టులో ఉంటాడు**

ఈ విషయాల గురించి న్యూజిలాండ్ హెడ్‌కోచ్ రాబ్ వాల్టర్ మాట్లాడుతూ.. "విలియమ్ పరిస్థితి బాధాకరంగా ఉంది.




అతడు త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. గ్లెన్, ఫిన్ కూడా ఇప్పటికే దూరమయ్యారు. ఇటీవలి కాలంలో వీరిద్దరు టీ20 జట్టులో కీలక బ్యాటర్లుగా మారిపోయారు. కానీ దురదృష్టవశాత్తూ గాయాలు వారిని వెంటాడుతున్నాయి. మిచెల్ సాంట్నర్ ఓ వరల్డ్‌క్లాస్ ప్లేయర్. ఆటగాడిగా, కెప్టెన్‌గా అతడి నైపుణ్యాలు అమోఘం. జట్టులో అతడు ఉంటాడు. అయితే, సర్జరీ తర్వాత ఫిట్‌నెస్ ఆధారంగా మ్యాచ్ ఆడతాడా? లేదా? అన్నది తేలుతుంది" అని తెలిపాడు. మరోవైపు.. పేస్ బౌలర్ బెన్ సీర్స్ రూపంలో కివీస్‌కు శుభవార్త అందింది. పక్కటెముకల నొప్పి నుంచి అతడు కోలుకున్నాడు. కాగా గాయం వల్ల ఈ పేస్ బౌలర్ జింబాబ్వే పర్యటనకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.




## ఓజీతో లెక్కలు సరిచేయనున్న పవన్

ఒకప్పుడు వసూళ్ల పరంగా రికార్డులు నెలకొల్పుతూ.. ఇండస్ట్రీ హిట్లు కొడుతూ టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడిగా ఉండేవాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్రాలు సాధించిన వసూళ్లు చూసి ఆయా సందర్భాల్లో అందరూ ఆశ్చర్యపోయారు. బాహుబలి కంటే ముందు ఇండస్ట్రీ రికార్డ్ పవన్ పేరిటే ఉంది. ఐతే రాజకీయాల్లో బిజీ అయ్యాక పవన్‌కు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. సరైన కాంబినేషన్లు కుదరలేదు. ఎక్కువగా రీమేక్‌లు చేశాడు. దీంతో ఆయన సినిమాల బిజినెస్, వసూళ్ల స్థాయి పడిపోయింది. అదే సమయంలో వేరే స్టార్లు ముందుకు దూసుకెళ్లిపోయారు. వంద కోట్ల షేర్ అన్నది చాలామందికి కేక్ వాక్ అయిపోయింది. కానీ పవన్ మాత్రం ఇంకా ఆ ఘనతను అందుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత దశాబ్ద కాలంలో ఆయన చేసిన స్ట్రెయిట్ మూవీస్ అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు డిజాస్టర్లు కాగా.. రీమేక్ మూవీస్ ఒక స్థాయికి మించి ఆడలేకపోయాయి. దీంతో వంద కోట్ల షేర్ అన్నది పవన్‌కు ఇప్పటికీ కలగానే ఉంది. కానీ ఈ కలెక్షన్ల రికార్డులు ఎప్పుడూ ఆయన దృష్టిలో ఉండలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని నడపడానికి మాత్రమే సినిమాలు చేస్తున్నానని ఆయన చెప్పిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఐతే పవన్ కొత్త సినిమా 'ఓజీ'కి ఉన్న అనూహ్యమైన హైప్ దృష్ట్యా వంద కోట్ల షేర్ అన్నది లాంఛనమే అనడంలో సందేహం లేదు. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా వంద కోట్ల షేర్ సాధించడానికి అడ్డంకులేమీ లేనట్లే. ఐతే పవన్ ఆ ఘనతను సాధిస్తే సరిపోదు. దానికి రెట్టింపు వసూళ్లు రాబడితేనే 'ఓజీ'ని సక్సెస్ ఫుల్ సినిమాగా నిలబెట్టగలడు. ఎందుకంటే ఈ సినిమాకు బిజినెస్ ఆ రేంజిలో జరిగింది. ఓజీ నైజాం హక్కులు మాత్రమే రూ.60 కోట్లు పలకడం విశేషం. ఆంధ్రా రైట్స్ రూ.75 కోట్లు, రాయలసీమయ హక్కులు రూ.25 కోట్ల దాకా పలికినట్లు సమాచారం. ఓవర్సీస్ రైట్స్ అన్నీ కలిపితే మొత్తం బిజినెస్ లెక్క రూ.200 కోట్లకు చేరుతోంది. అంటే ఆ మేరకు 'ఓజీ' షేర్ రాబట్టాల్సి ఉంది.



# రవితేజ ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్.. 'మాస్ జాతర' వాయిదా!

రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' విడుదల వాయిదా పడుతున్నట్లు గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో వచ్చిన పుకార్లే నిజమయ్యాయి. ఈ సినిమా రిలీజ్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ చిత్రం ఆగస్ట్ 27న విడుదల కావాల్సింది. కానీ ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు మాస్ జాతర విషయానికొస్తే.. 'ధమాకా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, హీరోయిన్ శ్రీలీల మళ్లీ జంటగా కలిసి నటిస్తున్న సినిమా ఇది. రవితేజ కెరీర్‌లోని ఈ 75వ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



## శ్రీలీల హిందీ డెబ్యూ ఎవరితో

తెలుగులో టాప్ మోస్ట్ డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న శ్రీలీల త్వరలో పరాశక్తితో తమిళంలో అడుగు పెట్టనుంది. కన్నడలో జూనియర్ ద్వారా ఆ లాంఛనం అయిపోవడంతో నెక్స్ట్ టార్గెట్ హిందీ కానుంది. తను అక్కడ రెండు సినిమాలు చేసింది. వాటిలో మొదటిది ఇబ్రహీం అలీ ఖాన్ సరసన చేసిన డైలర్. అయితే షూటింగ్ ఏ దశలో ఉందనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్డేట్ లేదు. స్త్రీ లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడాక్ ఫిలిమ్స్ దీనికి నిర్మాత. ట్విస్ట్ ఏంటంటే డైలర్ ని నేరుగా ఓటిటి రిలీజ్ చేయాలనే ఆలోచనలో నిర్మాణ సంస్థ ఉందని ముంబై టాక్. అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్స్ బలంగా ఉన్నాయి. డైలర్ కన్నా ఎక్కువగా శ్రీలీల ఆశలు కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న సినిమా మీదున్నాయి. ఆషీకీ 3గా ప్రచారంలో ఉన్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో మంచి పాటలు, సైయారా స్థాయిలో రొమాన్స్, యూత్ ని ఆకట్టుకునే అంశాలు చాలా ఉన్నాయని వినికిడి. ఇది థియేటర్ రిలీజ్ అవుతుంది. దీంతో తనకు పెద్ద బ్రేక్ దక్కుతుందనే నమ్మకం శ్రీలీలలో ఉంది. కార్తీక్ ఆర్యన్ తో తన స్నేహం గురించి ముంబై మీడియాలో ఏవేవో ప్రచారాలు జరిగినా వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తోంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.